# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 82 గుంటూరు, మంగళవారం 02- 12 - 2025 పేజిలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## థాంక్యూ సీఎం సార్ కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే ప్రవీణ్





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ :** అమరావతి మండలం పెద మద్దూరు గ్రామంలో పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ సోమవారం థాంక్యూ యు సీఎం సార్ కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా రెండవ విడత భూ సేకరణలో అమరావతి మండలంలోని నాలుగు గ్రామాలను కలపడం పై హర్షం వ్యక్తం చేసిన రైతులు రైతులతో కలిసి థాంక్ యు సీఎం ప్లే కార్డులను పట్టుకుని సంతోషం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే. రైతులకు మేలు జరిగే విధంగా రాజధాని కోసం రెండవ విడత భూసేకరణలో భూములను తీసుకునేందుకు నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు కి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మంచినేని రాజా, మాజీ అధ్యక్షులు మల్లాది విష్ణు, సీనియర్ నాయకులు వసంతరావు, శౌరయ, మండల తాసిల్దార్ మీసాల డానియల్ రైతులు తదితరులు పాల్గొన్నారు .

## పంచాయతీ భవనం శంకుస్థాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రవీణ్





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ :** అమరావతి మండలం చావపాడు గ్రామంలో 32 లక్షల వ్యయంతో నిర్మితమవుతున్న పంచాయతీ భవన%శీ% శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సీనియర్ నాయకులు వలివేటి ధర్మారావు,, మరియు మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రవీణ్





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ :** అమరావతి మండలం పెద మద్దూరులో పెన్షన్‌లను పంపిణీ కార్యక్రమంలో పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ సోమవారం పాల్గొన్నారు . ఈ సందర్భంగా స్వయంగా లబ్ధిదారులకు అధికారులతో కలిసి పెన్షన్ అందజేశారు . ఆయన మాట్లాడుతూప్రతి అర్హునికి పెన్షన్ నిరవధికంగా, సమయానికి అందేలా చర్యలు తీసుకుంటున్నామన్న ఎమ్మెల్యే. ప్రజల జీవన స్థాయిని మెరుగుపరచాలనే నమ్మకంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్న ఎమ్మెల్యే. వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు సురక్షితంగా జీవించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్న ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మంచినేని రాజా, తాసిల్దార్ డానియల్, ఓటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు

## ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం




అమరావతి, డిసెంబరు 1ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఏపీ సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లోకి ఏపీఎస్ ఆర్టీసీ ఉద్యోగ సంఘాలను, ఎన్ఎంయూఏ, ఎంప్లాయీస్ యూనియన్లను చేర్చింది రాష్ట్ర ప్రభుత్వం. రెండు ప్రధాన సంఘాలకు ఉద్యోగుల జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో సభ్యత్వం మంజూరు చేసింది. సభ్యత్వం మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది ప్రభుత్వం. ఈమేరకు ఉత్తర్వులు జారీ చేశారు జీఏడీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ ఎస్ రావత్. సభ్యత్వం రావడంతో ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు సత్వరమే పరిష్కారమయ్యే అవకాశాలు ఉన్నాయి. ప్రభుత్వ ఉద్యోగ సంఘాలతో జరిపే చర్చల్లో ఆర్టీసీ ఉద్యోగ సంఘాలు పాల్గొనే సదుపాయం కల్పించింది. ఉద్యోగుల సర్వీసు రూల్స్, పదోన్నతులు తదితర సమస్యలను నేరుగా ప్రభుత్వానికి తెలియజేసే అవకాశం ఉంది. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలపై ఉద్యోగ సంఘాలు ప్రభుత్వంతో చర్చించేందుకు అవకాశం కల్పించింది. సభ్యత్వం మంజూరుపై సీఎం చంద్రబాబుకు ఎన్ ఎంయూఏ, ఎంప్లాయీస్ యూనియన్ల నేతలు ధన్యవాదాలు తెలిపారు.

## పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న గంగారావు





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు బెల్లంకొండ న్యూస్ :** పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బీసీ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ మండల నాయకులు గుంజ గంగారావు సోమవారం మండలంలోని చంద్రాజుపాలెం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు అధికారులతో కలిసి పెన్షన్లు అందజేశారు ఆయన మాట్లాడుతూ ప్రతినెల క్రమం తప్పకుండా పెన్షన్ పంపిణీ చేస్తూ కూటమి ప్రభుత్వం ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయిందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆనంద్ ,నితీష్, మణికంఠ, తమ్మిశెట్టి వెంకటగిరి, తదితరులు పాల్గొన్నారు

## రాజధాని అసైన్డ్ భూముల కేసులో మరో కీలక పరిణామం

అమరావతి, డిసెంబరు 1 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి అసైన్డ్ భూముల వ్యవహారంలోతమపై నమోదైన కేసును కొట్టివేయాలని సీఎం చంద్రబాబు, మంత్రి నారాయణ.. ఏపీ హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్లపై ఇవాళ(సోమవారం) న్యాయస్థానంలో విచారణ జరిగింది. ఈ కేసులో ఫిర్యాదు చేసిన మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి తరపున పొన్నవోలు సుధాకర్ రెడ్డి హాజరు కావడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు సీనియర్ కౌన్సిల్ సిద్ధార్థ్ లూథ్రా. గతంలో పొన్నవోలు సీఐడీ తరపున అడిషనల్ అడ్వకేట్ జనరల్‌గా హాజరైన విషయాన్ని గుర్తు చేశారు లూథ్రా. ఇప్పుడు ఫిర్యాదుదారుడు తరపున హాజరుకావడం బార్ కౌన్సిల్ నిబంధనలకు విరుద్ధమని

2లో

వాదించారు లూథ్రా. అయితే, ఆళ్ల రామకృష్ణా రెడ్డి తరపున తాను హాజరుకావడాన్ని సమర్థించుకున్నారు పొన్నవోలు సుధాకర్ రెడ్డి. ఫిర్యాదు దారుడు తరపున పొన్నవోలు హాజరు కావచ్చా..? లేదా అనే విషయం వచ్చే విచారణలో తేలుస్తామని స్పష్టం చేసింది హైకోర్టు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆళ్ల రామకృష్ణా రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పట్లో చంద్రబాబు, నారాయణలపై కేసు నమోదు చేశారు సీఐడీ అధికారులు. సీఐడీ నమోదు చేసిన కేసుపై హైకోర్టు గతంలో స్టే విధించింది.

## క్రీడాకారినికి ఆర్థిక సహాయం అందజేసిన సామాజిక కార్యకర్త పవన్ యాదవ్.!!



**గుత్తి, క్రైమ్ కౌంటర్ న్యూస్ డిసెంబర్ 1 రిపోర్టర్ సి రాము :** అనంతపురం జిల్లా గుత్తి పట్టణం జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ నందు 9వ తరగతి చదువుతున్న మంజుల యాదవ్ కురస్ గేమ్ నందు జిల్లా జిల్లా తరపున మరియు స్టేట్ తరపున ఆడి బంగారు పతకం సాధించింది. ఉత్తరప్రదేశ్ నందు జరగబోయే పోటీలలో పాల్గొనుటకు వెళ్తున్న విద్యార్థిని గురించి విషయాన్ని తెలుసుకున్న గుత్తి పట్టణ సామాజిక కార్యకర్త పవన్ యాదవ్ విద్యార్థి చదువుతున్న స్కూలుకు వెళ్లి హెచ్ఎం సుంకన్న, పి డి. శ్యామల, డాక్టర్ ఎస్ మాధవరావు, ఉపాధ్యాయుల చేతుల మీదుగా ఆర్థికంగా మరియు ప్రోత్సాహకముగా సహాయం అందించారు.

## అనగాని సత్యప్రసాద్ గారికి స్వాగతం పలికిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి



**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి:::తిరుపతి డిసెంబర్ 01,2025**తిరుపతి జిల్లాలో రెండు రోజులు పర్యటన నిమిత్తం రేణిగుంట విమానాశ్రయానికి విచ్చేసిన తిరుపతి జిల్లా ఇంచార్జి, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ కి తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ డాలర్స్ దివాకర్ రెడ్డి స్వాగతం పలికారు. జీవకోన లో జరిగే ప్రభుత్వ పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడానికి తిరుపతి బయలుదేరి వెళ్లిన మంత్రి అనగాని సత్యప్రసాద్ , తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జోరు వానలో పెన్షన్ లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ



**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి::(సూళ్లూరుపేట) డిసెంబర్ 01** సూళ్లూరుపేట పట్టణం లోని సూళ్లూరు వాటర్ ట్యాంక్ సెంటర్ లో సోమవారం దిత్వా తుఫాను నేపథ్యంలో భారీ వర్షం కురుస్తున్నప్పటికీ ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ టిడిపి నేతలతో కలిసి ఎన్టీఆర్ భరోసా సామాజిక పెంక్షన్లను పంపిణి చేశారు,ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్యే స్వయంగా పెంక్షన్లు అందించి వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపాటు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఆకుతోట రమేష్, ఎఫ్ ఎస్ సీ ఎస్ చైర్మన్ ఏజి కిషోర్ ,టిడిపి జిల్లా అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్ రెడ్డి, టిడిపి నాయకులు పచ్చవ మాధవ నాయుడు,వెంకట స్వామి,మేడా సాయి,హనుమంత రావు,కట్టబోయిన వెంకటేష్ యాదవ్,ఆలీ,కొండల్ రావు, మునిరాజా,మునిసిపల్ కమీషనర్ చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి వేదిక్ మ్యాథ్స్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన శ్రీ సరస్వతి హై స్కూల్ విద్యార్థులు.!!






**పెద్దవడుగూరు క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలంలోని కేంద్రంలోని శ్రీ సరస్వతి హై స్కూల్ విద్యార్థులు అనంతపురంలో నిర్వహించిన జిల్లా స్థాయి వేదిక్ మాథ్స్ పోటీల్లో విజయం సాధించి పలు ర్యాంకులను కైవసం చేసుకున్నారు. విశ్వం ఎడ్యుటెక్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి ఛాంపియన్ గా నిలిచిన 9వ తరగతి విద్యార్థిని యోగేశ్వరిని కరస్పాండెంట్ మారుతి ప్రసాద్ గారు అభినందించారు. విద్యార్థుల విజయం పట్ల తల్లిదండ్రులు, గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తపరిచారు.

# నారాయణ వనంలో కొత్త పాత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సత్యవేడు ఎమ్మెల్యే శ్రీ కోనేటి ఆదిమూలం





**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి::నారాయణ వనం డిసెంబర్ 01,2025**రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల అర్హులైన నిరుపేదలకు అందిస్తున్న పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం 9 గంటలకు నారాయణ మండలం బ్రాహ్మణతాంగల్ పంచాయితీ వడ్డీలలో స్థానిక శాసనసభ్యులు శ్రీ కోనేటి ఆదిమూలం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ మేరకు పెంచిన పింఛన్లను ప్రతినెల 1వ తేదీ సకాలంలో అర్హులైన వారందరికీ అందజేస్తున్నట్లు తెలిపారు కూటమి ప్రభుత్వం ఏర్పడి సుమారు ఒకటిన్నర సంవత్సరాలు పూర్తవుతున్న సమయంలో ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు గుర్తు చేశారుఈ సందర్భంగా మండలంలోని బ్రాహ్మణ తాంగెల్ భీముని చెరువు కళ్యాణపురం నారాయణవనం పంచాయతీలుకి సంబంధించి కొత్తగా మంజూరైన పింఛన్లను కూడా అందజేశారుఎమ్మెల్యేకి దీర్ఘకాలిక సమస్యలను చెప్పుకున్న వడ్డీలు గ్రామస్తులుమండలంలోని బ్రాహ్మణ తాంగాల్ పంచాయతీ వడ్డీల ళ్లు, ఏరికం బట్టు బ్రాహ్మణ తాంగెల్ దళితవాడ తిరువత్యం నాగిలేరు గ్రామాల్లో కూడా స్మశాన సమస్య వుందన్నారు. ఒక్క వడ్డీళ్లలో సుమారు 50 కుటుంబాల వరకు కాపురం ఉన్నామని ఎవరైనా మరణిస్తే వారిని దహన క్రియలు చేయడానికి స్మశాన సమస్య కొన్నేళ్లుగా ఉందన్నారు ఈ స్మశాన సమస్యపై ఎన్నోసార్లు ఉన్నతాధికారులకు తమకు అర్జీలు ఇచ్చిన ఇంతవరకు పరిష్కారం కాలేదని తెలిపారుదీనిపై స్పందించిన ఎమ్మెల్యే ఎంపీడీవో అరుణ కి ఈ ఓ పి ఆర్ డి డాక్టర్ వీరయ్య కి ఈ సమస్యపై వెంటనే పరిష్కారం చూపాలని అలాగే గ్రామంలో విద్యుత్ లైట్ల సమస్య వీధి కాలువ సమస్య కూడా పరిష్కరించాలన్నారుస్మశాన స్థలానికి సంబంధించి సమస్య ఉంటే వెంటనే గౌరవ జిల్లా కలెక్టర్ కి తెలియజేసి ల్యాండ్ కొనుగోళు చేసి వారికి ల్యాండ్ కేటాయించి న్యాయం చేయాలని తెలిపారుఈ కార్యక్రమంలో జడ్పీ ఫైనాన్స్ కమిటీ మెంబర్ శ్రీ కోనేటి సుమన్ కుమార్ మాజీ ఎంపీపీ గోవిందస్వామి, బిఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి కే ధనంజయులు, స్థానిక నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసినఎమ్మెల్యే జూలకంటి

**క్రైం కౌంటర్ కారంపూడి రిపోర్టర్ దివాకర్** ఎన్నో దశాబ్దాల కాలంలో మరుగున పడిన ఒప్పిచర్ల గ్రామంలో ఎస్ పేట కాలనీ రోడ్డుకు మోక్షం కల్పిస్తూ రూ 70 లక్షల నిధులతో నూతన సీసీ రోడ్డు నిర్మాణానికి సోమవారం ఎమ్మెల్యే జూలకంటి భూమి పూజ చేసి, శంకుస్థాపన చేశారు. అనంతరం జడ్పీ హైస్కూల్ నందు రూ. 56.79 నిధులతో నూతనంగా నిర్మించిన ఆరు తరగతి గదులను ఆయన ప్రారంభించారు. అనంతరం అభివృద్ధి కార్యక్రమాలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాచర్ల నియోజకవర్గానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించి.., దశాబ్దాలుగా నోచుకోని పలు అభివృద్ధి పనులను పట్టాలెక్కిస్తున్నారని వెల్లడించారు. ప్రభుత్వ విద్యకు పూర్వవైభవం తీసుకొచ్చేలా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అహర్నిశలు శ్రమిస్తున్నారని వివరించారు. విద్యతోనే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చునని ఇదే ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించిన పావని చంద్రిక నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి పంగులూరి పుల్లయ్య,



టిడిపి రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్యా, గ్రామ సర్పంచ్ పుష్పలత శివరామ్ మరియు మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

# పేదలకు భరోసా కల్పించేలా పింఛన్ల పంపిణీ మద్దిరాల గంగాధర్

**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశానుసారం, పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ సూచనలతో గారపాడు గ్రామంలో పింఛన్ పంపిణి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మద్దిరాల గంగాధర్ పాల్గొని పింఛన్లు పంపిణి చేసారు. ఈ సందర్భంగామద్దిరాల మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబం ఆనందంగా జీవించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పింఛన్ పథకాన్ని విస్తృతంగా అమలు చేస్తున్నారన్నారుఎన్టీఆర్ భరోసా పింఛన్లను 4000, 6000, 15,000లకు పెంచి పేదలకు ఆర్థిక భరోసాను కూటమి ప్రభుత్వం కల్పించిందని తెలిపారు ప్రతి అర్హుడైన వృద్ధుడు, వితంతువు, వికలాంగుడు కూటమి ప్రభుత్వం అందించే పెన్షన్ ద్వారా ఆర్థిక భరోసా పొందుతున్నారు. పింఛన్ దారుడు మరణిస్తే స్పౌజ్ ఫించను కింద మరుసటి నెలలో వితంతు పింఛన్ అందజేసి ఆడపడుచుల కన్నీళ్లు తుడిచి ధైర్యాన్ని ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు .పేద ప్రజల జీవితాలను సుస్థిరం చేయడం, వారికి కనీస అవసరాల భరోసా కల్పించడం మన కూటమి ప్రభుత్వ ధ్యేయం తెలిపారు. పింఛన్ అర్హత కలిగినవారు లబ్ధి పొందే వరకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు.చంద్రబాబు దూరదృష్టి, సంక్షేమ పాలన ఫలితంగా ప్రతి ఇంటికి సంతోషం చేరుతుందని భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి



తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పెదకూరపాడు నియోజకవర్గ సీనియర్ యువ నాయకులు మక్కెన సాగర్, పెనుముచ్చు రమేష్, మేడా రమణ, పొదిలి కోటేశ్వరరావు, పెనుముచ్చు కరుణాకర్ మరియు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో బాలబాటులో ఏర్పాటు చేసి విద్యార్థి దశ నుంచే చదువు పట్ల అవగాహన కలిగి ఉండాలి






గ్రామీణ ప్రాంతాల్లో బాలబాటులో ఏర్పాటు చేసి విద్యార్థి దశ నుంచే చదువు పట్ల అవగాహన కలిగి విధంగా పాలబాటలు పనిచేస్తున్నాయని కార్డ్ సమస్త పల్నాడు జిల్లా డిప్యూటీ డైరెక్టర్ తాళ్లూరి అమర్నాథ్ అన్నారు ఆయన ఈరోజు సంతమాగులూరు మండలం ఏల్చూరు గ్రామం నందు బాలబాట డెవలప్మెంట్ ఆర్గనైజర్ల శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి ఆయన మాట్లాడారు ఈ కార్యక్రమంనకు సంతమాగులూరు మండలం ఏరియా కోఆర్డినేటర్ జార్జి అధ్యక్షత వహించారు అమర్నాథ్ మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ కోసం అందరూ కృషి చేయాలని ఆయన అన్నారు బాల్య వివాహాలు మీద నిర్మూలన కోసం బాలబాట డెవలప్మెంట్ ఆర్గనైజర్లు కృషి చేయాలని ఆయన అన్నారు డి డి సుబ్బారావు మాట్లాడుతూ బాలబాటల్లో నైతిక విలువలతో పాటు క్రమశిక్షణ తో పాటు విద్యను బాలబాటల్లో అభివృద్ధిని చేస్తున్నామని ఆయన అన్నారు తెలుగుదేశం నాయకులు ఎంపీటీసీ గాలి రవి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో విద్య కోసం కృషి చేయడం అభినందనీయమని నేటి సమాజంలో సేవా దృక్పథం కొరవడిందని అని కార్స్ సమస్త క విద్యాభివృద్ధి కోసం చేస్తున్న కృషి అభినందనీయమని ఆయన అన్నారు అనంతరం బాలబాట డెవలప్మెంట్ ఆర్గనైజర్లకు నెలవారి నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది

# ప్రజలతో మమేకమౌతున్న శంకరన్న..!

**-సామాజిక పెన్షన్ పంపిణీ సజావుగా సాగేలా ప్రత్యేక చర్యలు**
**-కీళ్ళపూడి, అచ్చంనాయుడ కండ్రిగలో పెన్షన్ లు పంపిణీ**





**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి:::నాగలాపురం డిసెంబర్ 01**తెలుగుదేశం పార్టీ హయాంలో, కూటమి ప్రభుత్వ పాలన సమర్థతవంతంగా ప్రజా సంక్షేమ సారధిగా సాగుతోందని ప్రోగ్రామ్స్ కో ఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి అన్నారు.

దిత్వా తుఫాను ప్రభావంను ఎదుర్కొనెలా అధికార యంత్రాంగంతో కలిసి ముందస్తు చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. దిత్వా తుఫాను ప్రభావం అధికంగా ఉన్నప్పటికి , సోమవారం ఆయన పిచ్చాటూరు, నాగలాపురం మండలాల్లో పర్యటించారు. నాయకులు, కార్యకర్తలతో కలసి సామాజిక పెన్షన్ లను అందజేశారు. సత్యవేడు నియోజకవర్గం లో సామాజిక పెన్షన్ లు సకాలంలో పంపిణీ చేసేలా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలు, కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు

# ఏపీ ఎన్జీజీవోస్ నూతన ప్రెసిడెంట్ ను సన్మానించిన దళిత నాయకులు.





క్రోసూరు సోమవారం క్రోసూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్దనున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు డాక్టర్ బాబు జగజీవన్ రామ్ విగ్రహాల వద్ద ఆంధ్రప్రదేశ్ ఎన్జిజీవోస్ అసోసియేషన్ పెద్దకూరపాడు తాలూకా యూనిట్ నూతన ప్రెసిడెంట్ గా నియమితులైన పోసిపోగు వెంకట్రావు ను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించిన ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర హోనర్బల్ చైర్మన్"సేవారత్న" గార్లపాటి దాసు. ఆంధ్రప్రదేశ్ చర్మకారుల సేవా సంఘం బంగారు జిల్లా అధ్యక్షులు చిలక భాస్కరరావు. పెదకూరపాడు నియోజకవర్గ బీఎస్పీ నాయకులు గనిపల్లి రాజశేఖర్. డాక్టర్ నందిగం శ్రీనివాసరావు. వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దుద్దుల యెహోవాను. పెదకూరపాడు నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ నాయకులు వేమవరపు జీవన్ మాదిగ. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నందిగం దేవదాస్. క్రోసూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎక్స్టెన్షన్ అధికారి శిఖ సామ్సను. హెల్త్ సూపర్వైజర్ శివుడు. హెల్త్ అసిస్టెంట్ ప్రేమ్ రాజ్. సేవల శ్రీనివాసరావు. చిలక రవి. చిలక మరియదాసు. చిలక నరేంద్ర. మొదలగువారు. ఈ సందర్భంగా గార్లపాటి దాసు మాట్లాడుతూ వెంకటరావు 14 సంవత్సరముల నుండి హెల్త్ డిపార్ట్మెంట్లో ఎక్స్టెన్షన్ అధికారిగా వివిధ జిల్లాలలో పనిచేస్తూ ప్రస్తుతం మాదిపాడు లో పనిచేస్తున్న వెంకట్రావును ఏపీ ఎన్జీజీవోస్ అసోసియేషన్ వారు ఏకగ్రీవంగా ఎన్నుకోవటం హర్షించదగ్గ విషయమని అన్నారు అంతేకాకుండా వెంకట్రావుకు హెల్త్ డిపార్ట్మెంట్లో ప్రమోషన్ రావాలని అసోసియేషన్ వారి సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని గార్లపాటి దాసు అన్నారు.

# గిరిజన కాలనీ లో టీడీపీ మండలం అధ్యక్షులు సుధాకర్ నాయుడు ఆధ్వర్యంలో పింఛన్ పంపిణి



**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి:: బుచ్చినాయుడు కండ్రిగడిసెంబర్ 01,2025** తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని ఈ బి సి గిరిజన కాలనీలో ఈరోజు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జ్యోతి సుధాకర్ నాయుడు సచివాలయా సిబ్బంది మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎం సుధాకర్ నాయుడు మాట్లాడుతూ తుఫాను,వరదలు వచ్చినా,వాన వచ్చినా మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు ఒకటవ తారీఖున మీకందరికీ ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో పింఛన్ల పంపిణీ కార్యక్రమం అధికారుల ద్వారా ఇప్పించడం జరుగుతున్నది కావున మన ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు కి ధన్యవాదాలు తెలియజేయవలసిందిగా మరియు ఇది మన ప్రభుత్వా%శీ% మన మంచి ప్రభుత్వం

# సత్తెనపల్లి పట్టణం ఆటోనగర్ నందు మిత్ర ఆటోనగర్ వర్కర్స్ యూనియన్ రెండవ వార్షికోత్సవానికి హాజరైన శాసనసభ్యులు శ్రీ కన్నా లక్ష్మీనారాయణ గారు





**సత్తెనపల్లి నియోజకవర్గం** ఆటోనగర్ సమస్యలను వివరించిన యూనియన్ సభ్యులు సత్తెనపల్లి పట్టణంలో ఆటోనగర్ ఏర్పాటుకు అవసరమైన అనుమతులు ఇవ్వాలని గతంలోనే ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని కోరామని తెలియజేసిన శాసనసభ్యులు శ్రీ కన్నా లక్ష్మీనారాయణ గారు..అన్నింటిని పరిశీలించి సమస్య లకు పరిష్కారం చూపిస్తానని ముఖ్యమంత్రి గారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ వార్డు నాయకులు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు

# ప్రేమికులు నాగార్జున సాగర్ కుడి కాలవలో దూకి ఆత్మయత్నం





**క్రైమ్ కౌంటర్ న్యూస్ మాచర్ల పులిమెల మాణిక్యం.**మాచర్ల మండలం లింగాపురం కాలనీ బొంబాయి కంపెనీ బ్రిడ్జి మీద నుంచి దూకి ప్రేమ జంట వీర్ల గోవర్ధన్,దాసరి లక్ష్మి ఆత్మహత్య.పెద్ద కాలువ లో దాసరి శ్రీలక్ష్మి మృతదేహం లభ్యం.వీర్ల గోవర్ధన్ గల్లంతు గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు,కుటుంబ సభ్యులు వివరాలు తెలియాల్సింది..

# మాచర్లలో ఎలక్ట్రానిక్ మీడియా,రాష్ట్ర అధ్యక్షుడు ఏచూరి శివకు ఘన సన్మానం

**క్రైమ్ కౌంటర్ న్యూస్ మాచర్ల పులిమెల మాణిక్యం** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడిగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికై మాచర్ల పట్టణానికి విచ్చేసిన సందర్భంగా,స్థానిక ఎలక్ట్రానిక్ మీడియా,ప్రింట్ మీడియా ప్రతినిధులు రాష్ట్ర అధ్యక్షుడు ఏచూరి శివను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎలక్ట్రానిక్ మీడియా,ప్రింట్ మీడియా ప్రతినిధులు మాట్లాడుతూ,"రాష్ట్రవ్యాప్తంగా ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఏచూరి శివ ఎల్లప్పుడూ కృషి చేస్తుంటారు. రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జర్నలిస్ట్ సంఘీంభావానికి ప్రతీక" అని అన్నారు.జర్నలిస్టులకు ప్రభుత్వ పథకాలు చేరేలా,అక్రెడిటేషన్, ఇన్సూరెన్స్,సేఫ్టీ, ప్రొటెక్షన్ తదితర అంశాల్లో ఆయన పోరాటాన్నివారు ప్రశంసించారు.మాచర్లలో మీడియా అభివృద్ధికి మరింత సహకారం అందిస్తామని అధ్యక్షుడు ఏచూరి శివ హామీ ఇచ్చారు. సన్మాన కార్యక్రమంలో మాచర్ల ప్రాంతానికి చెందిన అనేకమంది ఎలక్ట్రానిక్ మీడియా,ప్రింట్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.



# బిక్కవోలు లో కాంగ్రెస్ సమావేశం.



**బిక్కవోలు క్రైం కౌంటర్. డిశంబర్ 2** ఈ రోజు సోమవారం అనపర్తి నియోజకవర్గం బ్లాక్ 2 కాంగ్రెస్ సంఘటన సృజన అభియాన్ కార్యక్రమం బిక్కవోలు మండలం బలభద్రపురం లో ఎ ఐ సి సి కార్యదర్శి శ్రీమతి అంబా ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు టి కె విశ్వేశర రెడ్డి అధ్యక్షులు గా జరిగిన ఈ కాకాంగ్రస్య క్రమం లో వివిధ విభాగాల అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు. తూర్పు గోదావరి జిల్లా పార్టీ పరిశీలకురాలిగా శ్రీమతి అంబా ప్రసాద్, అందరిని వ్యక్తిగతంగా పార్టీ కోసం వివరాలు అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను పార్టీ పరిశీలకురాలుగా వచ్చానని ఇక్కడి అనుబంద శాఖల పనితీరు, పార్టీ అభివృద్ధి హై కమండ్ దృసి కి తీసుకెళ్లతానని తెలిపారు. ఈ సందర్భంగా వక్తలు జిల్లా అధ్యక్షులు గా విశ్వశ్వర రెడ్డి పనితనంను ప్రశంశించారు. ఈ సమావేశం లో కాంగ్రెస్ నాయకులు రాజమండ్రి రూరల్కో ఆర్డినేటర్ జె టి రామారావు,, రాజానగరం కాంగ్రెస్ కో ఆర్డినేటర్ వాడయార్,కాంగ్రెస్ మహిళా ప్రతినిధి మోటా శారద, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనేక మంది కార్యకర్తలు పాల్గొని కాంగ్రెస్ కు మద్దతు పలికారు.

# పెన్షన్ అందించిన మన్నెం శీను నలజాల కోటి





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు కోసూరు న్యూస్ :** కోసూరు మండలం కోసూరు గ్రామంలో సోమవారం మండల తెదేపా సీనియర్ నాయకులు శీను మరియు నల్లజాల కోటేశ్వరరావు అధికారులతో కలిసి లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్ అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన మాట తప్పకుండా కూటమి ప్రభుత్వం ప్రతినెల పెన్షన్ అందిస్తుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు .

# వాటర్ ట్యాంక్ నిర్మాణానికి కంబాల లక్ష రూపాయలు విరాళం



**గోకవరం నవంబర్ 01 క్రైమ్ కౌంటర్ ప్రతినిధి** రాజానగరం మండలం శ్రీచక్రద్వారా బంధం గ్రామంలోని శ్రీశ్రీశ్రీ భవాని సమేత చంద్రమౌళీశ్వర స్వామి ఆలయం వద్ద వాటర్ ట్యాంక్ నిర్మాణానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు లక్ష రూపాయలు విరాళాన్ని సోమవారం అందజేశారు. ఇటీవలే శ్రీచక్రద్వార బంధం గ్రామంలో చంద్రమౌళీశ్వర స్వామి ఆలయం వద్ద జరిగిన లక్ష దీపోత్సవం కార్యక్రమంలో కంబాల శ్రీనివాసరావు కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు, గ్రామస్తులు అలయం వద్ద తాగు నీటి సమస్య ఉందని, వాటర్ ట్యాంక్ నిర్మాణానికి సహాయం చేయాలనీ కంబాల శ్రీనివాసరావును కోరారు. తక్షణమే స్పందించిన ఆయన వాటర్ ట్యాంక్ నిర్మాణానికి లక్ష రూపాయలు విరాళాన్ని అక్కడే ప్రకటించారు. దీనిలో భాగంగా సోమవారం లక్ష రూపాయలు విరాళం చెక్ ను రాజానగరం బీజేపీ మండల అధ్యక్షులు ఆళ్ల శివ నాగరాజు సమక్షంలో కమిటీ సభ్యులు, గ్రామస్తులకు గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద అందజేసారు.

# ఆంధ్రప్రదేశ్ వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వరరావు మాచర్ల లో ఆత్మీయ పర్యటన

**క్రైమ్ కౌంటర్ న్యూస్ మాచర్ల పులిమెల మాణిక్యం.** ఆంధ్రప్రదేశ్ వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వరరావు మాచర్లకు విచ్చేసి, వడ్డెర సామాజిక వర్గాన్ని ఉద్దేశించి ఆత్మీయ పర్యటన నిర్వహించారు. ఈ పర్యటనలో ఆయన వడ్డెర సామాజిక వర్గ ప్రజల సమస్యలు, అవసరాలు తెలుసుకుని,ప్రభుత్వ సంక్షేమ పథకాలు వారికి ఎలా చేరువవుతున్నాయో పర్యవేక్షించారు.

పెన్షన్ కార్యక్రమం

ఆత్మీయ పర్యటన అనంతరం,చైర్మన్ ఈశ్వరరావు నిర్వహించిన పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వడ్డెర సామాజిక వర్గానికి చెందిన పలువురు లబ్ధిదారులకు వృద్ధాప్య, వితంతు,వికలాంగుల పెన్షన్లను పంపిణీ చేశారు. ఆలయ దర్శనం పెన్షన్ కార్యక్రమం పూర్తయ్యాక,చైర్మన్ వడ్డెర కాలనీకి చేరుకున్నారు. అక్కడ ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకుని,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పర్యటనలో చైర్మన్ తో పాటు స్థానిక నాయకులు, కార్పొరేషన్ సభ్యులు మరియు వడ్డెర సామాజిక వర్గ పెద్దలు పాల్గొన్నారు. రాష్ట్ర



వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ కొమెరా దుర్గారావు,జనసేన పట్టణ నాయకులు ప్రముఖ న్యాయవాది బత్తుల బాబురావు,బిజెపి ఓర్చు కాంతి కుమార్,టిడిపి నాయకులు మంజుల వెంకటేశ్వర్లు,దేరంగుల దాసరయ్య,బండారు శీను,కొమెరా శివ,తదితరులు పాల్గొన్నారు.

# ఏడవ రోజు" ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాలు




**: క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ :** ఏడవ రోజు ప్రజల వద్దకు ప్రవీణ్ వంద రోజులు 100 గ్రామాలు పర్యటన కార్యక్రమాన్ని అమరావతి మండలం పెద మద్దూరులో నిర్వహించిన పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ .

ప్రజల సమస్యల పై అర్జీలను స్వీకరించి సమస్య పరిష్కారం కోసం సంబంధిత అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే. గ్రామ ప్రజల సమస్యల పరిష్కారమే



లక్ష్యంగా అధికారులు పని చేయాలన్న ఎమ్మెల్యే. ప్రజలు కూటమి ప్రభుత్వం పాలన పై సంతృప్తితో ఉన్నారన్న ఎమ్మెల్యే. రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వం అమలు చేయనున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించిన ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మంచినేని రాజా, మల్లాది విష్ణు, శవరయ్య, కన్యధార వసంతరావు, తాసిల్దార్ డానియేలు, ఎంపీడీవో పార్వతి, కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

# తెదేపా శిక్షణా శిబిరంలో పాల్గొన్న నందిగం ఆశీర్వాదం




**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అచ్చంపేట న్యూస్ :** పెదకూరపాడు నియోజకవర్గ



శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఆశీస్సులతో రాష్ట్ర టిడిపి కార్యాలయంలో 100 మంది మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శుల శిక్షణ శిబిరంలో జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తో అచ్చంపేట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం మండల ప్రధాన కార్యదర్శి కట్టేకోట శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు .

# ఎయిడ్స్ వ్యాధి పట్ల అందరూ అవగాహన కలిగి ఉండాలి




**: క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ :** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా అమరావతి పట్టణంలో గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంద సంస్థ మరియు అమరావతి కో. లోకేటెడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక సత్తనపల్లి రోడ్ లోని అంబేద్కర్ విగ్రహం దగ్గర నుండి భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీని అమరావతి కో లొకేటెడ్ వైద్యాధికారి ఎస్ మౌనిక జండా ఊపి ర్యాలీ ని ప్రారంభించారు. అమరావతి పురవీధుల నుండి గాంధీ బొమ్మ సెంటర్ వరకు కొనసాగింది అనంతరం అంబేద్కర్ విగ్రహం దగ్గర ఏర్పాటు చేసిన మానవహారంలో డాక్టర్ మౌనిక మాట్లాడుతూ హెచ్ఐవి బాధితుల కొరకు ప్రభుత్వ వైద్యశాలలో అందిస్తున్న ఐ సి టి సి, ఏ ఆర్ టి సేవలను గురించి క్షేత్రస్థాయి వరకు తెలియజేయాలన్నారు. సిస్టర్ యాంటో మాట్లాడుతూ హెచ్ఐవి బాధితులు క్రమం తప్పకుండా మందులు వాడుకుంటే ఎక్కువ కాలం జీవించే అవకాశం ఉందన్నారు. హెచ్ఐవి సోకిన బాధితులకు ప్రభుత్వ పథకాలు చేరువ అయ్యేవిధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి కే లక్ష్మీ




మనోహర్ మాట్లాడుతూ హెచ్ఐవి బాధిత గర్భిణీ స్త్రీలు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు రక్త పరీక్షలు చేయించుకుంటే పుట్టబోయే బిడ్డకు హెచ్ఐవి సోకకుండా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సూరిబాబు మాట్లాడుతూ ప్రపంచంలోనే భారతదేశం ఎయిడ్స్ లో రెండవ స్థానంలోఉందన్నారు. మనదేశంలో ఆంధ్రప్రదేశ్ రెండో రాష్ట్రం అన్నారు. లక్ష్మణ్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి సోకిన వారిని ప్రేమతో ఆదరించి వారికి మనోధైర్యం కల్పించాలన్నారు హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి సోకటం చాలా బాధాకరం దీనిని సమూలంగా నిర్మూలించాలంటే యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి సురక్షితమైన లైంగిక అలవాట్లు కలిగి ఉండాలని ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన చట్టం 2017 పై అవగాహన కలిగి మరియు జాతీయ టోల్ ఫ్రీ నెంబర్ 10 97 పై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం పి హెచ్ ఎ లు మరియు సిహెచ్ఓలు గుడ్ షెఫర్డ్ సిస్టర్స్ డియానా ,పావని ,స్మిత సంస్థ సిబ్బంది ,ఆశ వర్కర్లు ,హెల్త్ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి ఇంటికి వెళ్లి వృద్ధులకు దివ్యాంగులకు అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేసిన సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ గారు





**సత్తెనపల్లి నియోజకవర్గం** సత్తెనపల్లి నియోజకవర్గం లో ఉదయాన్నే ప్రారంభమైన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ. ర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ లు అందిస్తున్నాం పెద్దఎత్తున ప్రజలకు సంక్షేమం అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్.. ప్రజలకు అభివృద్ధి తో కూడిన సూపరి పాలన అందిస్తున్నాంపేదల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ద్వారా లక్షలాది మంది నిరుపేదలకు ఆర్థిక భరోసా లభిస్తుంది 10వ సచివాలయం నందు 487 మంది లబ్ధిదారులకు 21,02,000రూపాయలు పెన్షన్లు అందిస్తున్నాం రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు ఈ రోజు సత్తెనపల్లి పట్టణం 22వ వార్డు నందు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఇంటి ఇంటికి వెళ్లి పంపిణీ చేసిన నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మీనారాయణ గారు

ఈ కార్యక్రమం లో వివిధ హెూదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ వార్డు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎయిడ్స్ రహిత సమాజనికి కృషి చేయాలి శిఖా శాంసన్



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు కోసూరు న్యూస్ :** ఎయిడ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ అన్నారు . సోమవారం అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా పలనాడు జిల్లా క్రోసూరు మండలం ఎర్రబాలెంలో జరిగిన ప్రదర్శన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు ఎయిడ్స్ నిర్మూలన మన బాధ్యత అనే సందేశంతో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా శాంసన్ హెచ్ఐవి బివ్యాధి వ్యాప్తికి కారణాలు, వ్యాధి లక్షణాలు వివరించారు అ సురక్షిత లైంగిక సంబంధాలు పెట్టుకోవడం, స్టెరలైజ్ చేయని సూది మందులు తీసుకోవడం, రక్తమార్పిడికి ముందు రక్త పరీక్షలు చేయకపోవడం, హెచ్ఐవి సోకిన తల్లి గర్భం దాల్చిన లేక ప్రసవించిన లేక రొమ్ము పాలు త్రాగిన శిశువుకు ఈ వైరస్ సోకుతుంది అన్నారు వేశ్యలు అపరిచితులతో అక్రమ లైంగిక సంబంధాలు ప్రమాదకరమని ఆయన పేర్కొన్నారు హెచ్ఐవి ఎయిడ్స్ లక్షణాలు బరువు తగ్గటం జ్వరం రాత్రులు చెమట పట్టటం అలసట కడుపునొప్పి దగ్గు ఆకలి నశించటం డయేరియా వాంతులు ఒళ్ళు నొప్పులు మింగటం ఇబ్బంది కావడంతో నొప్పి లాంటి పలు లక్షణాలు అని ఆయన పేర్కొన్నారు ప్రపంచ ఎయిడ్స్ దినం బి2025 థీమ్ గా “అవాంతరాలను అధిగమిస్తూ పరివర్తన దిశగా ప్రజా స్పందన కార్యాచరణ అమలు”అనే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయటం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఉప్పు రజిని, ఆరోగ్య కార్యకర్త బి ధనలక్ష్మి, అంగన్వాడీ టీచర్ బి మల్లిక, ఆశా కార్యకర్తలు కే పార్వతి జె సుస్మిత, కే గౌతమ్ తదితరులు పాల్గొన్నారు

# పేదలకు అండగా నిలవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం కొమ్మాలపాటి

**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ..

దేశంలోని ఏ రాష్ట్రంలో లేనివిధంగా పింఛన్లు అన్ని సంక్షేమ పథకాల అమలులో రికార్డులు సృష్టిస్తున్న ఏపీ భారీ బడ్జెట్ అయినప్పటికీ సీఎం చంద్రబాబు నాయుడు అనుభవంతో పటిష్టంగా అమలు దేశంలో ఈ స్థాయిలో ప్రజలకు పింఛన్లు పంపిణీ చేసే మరో రాష్ట్రం లేదనీ, ఏపీలో పింఛన్ల కోసం ఏటా రూ.33 వేల కోట్లు కూటమి ప్రభుత్వం ఖర్చుపెడుతుందన్నారు.వృద్ధులు, వితంతువులు రూ.4 వేలు, దివ్యాంగులు రూ.6 వేలు, మంచానికి పరిమితమైన వారు రూ.15 వేలు చొప్పున పింఛన్ అందుకుంటున్నారు. మహారాష్ట్ర లాంటి పెద్ద రాష్ట్రంలో పింఛన్ల కోసం కేవలం రూ. 8 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేస్తున్నారాని, పేదలకు అండగా నిలవడమే లక్ష్యంగా సామాజిక పింఛన్లకు సీఎం చంద్రబాబు నాయుడు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారనీ అన్నారు.తెలంగాణలో రూ.2 వేలు, మహారాష్ట్రలో రూ.1,200 తమిళనాడులో రూ.1000, కర్నాటకలో రూ.600 మాత్రమే పింఛన్ గా అందుతోందనీ అన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన నుంచి దీపం పథకంలో భాగంగా మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నారనీ, స్త్రీశక్తి పథకంలో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నారన్నారు.అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకంలో రైతులకు ఏడాదికి రూ.20 వేలు అందుతోందనీ, గత ప్రభుత్వ హయాంలో రైతులకు కేవలం రూ.13500 మాత్రమే ఇచ్చారనీ గుర్తు చేసారు.వైసీపీ పాలనలో ఒక బిడ్డకు మాత్రమే అమ్మఒడి ఇవ్వగా, కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పేరుతో ఎంత మంది బిడ్డలుంటే అందరికీ ఇస్తున్నాం అన్నారు. గిరిజనులు గతంలో ఒక బిడ్డను మాత్రమే స్కూలుకు పంపే పరిస్థితి ఉండేది. ప్రస్తుతం ఎక్కువ మంది పిల్లలను స్కూలుకు పంపుతుండటం సంతోషదాయకంమత్స్యకారులకు వేట విరామ భృతి గతంలో రూ.10 వేలు ఇస్తుండగా, ప్రస్తుత కూటమి ప్రభుత్వం రూ.20 వేలకు పెంచింది



అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందిభారీ బడ్జెట్ అయినప్పటికీ... ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన అనుభవంతో ఈ పథకాలన్నింటిని అమలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెలా 1వ తేదీనే జీతాలు ఇవ్వడంతో పాటు పింఛన్ల కోసం రూ.2700 కోట్లు పంపిణీ చేయడం ఆషామాషీ కాదన్నారు.కేంద్రం ఇచ్చే నిధులకు మాత్రమే పరిమితం చేసి, రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయికి ఇవ్వకపోగా జగనన్న కాలనీల పేరుతో హడావుడి చేశారన్నారు. ఇప్పుడు మళ్లీ కూటమి ప్రభుత్వం వచ్చాక గిరిజనులకు రూ.2.55 లక్షలు, దళితులు, బీసీలకు రూ.2.30 లక్షలకు పెంచారు కొత్తగా 5 లక్షల ఇళ్లు మంజూరు చేస్తున్నారు..నాణ్యతతో ఇళ్ల నిర్మాణం జరుగుతొందన్నారు.



# 2,43,184 మందికి పింఛన్ల పంపిణీ

జిల్లాలో సోమవారం ఉదయం 8 గంటలకు పింఛన్ల పంపిణీ మొదలైంది. వర్షం పడుతున్నా సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందించారు. మొత్తం 2,62,108మందికిగాను సాయంత్రం 7 గంటలకు 2,42,935 మందికి (92.78శాతం) రూ.104.16 కోట్లను పంపిణీ చేసినట్లు డీఆర్డీఏ పీడీ శోభన్‌బాబు, ఏపీడీ ప్రభావతి తెలిపారు. తిరుపతి నగరం జీవకోనలో మంత్రి అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, పలువురు కార్పొరేటర్లు, కలెక్టర్ వెంకటేశ్వర్, ఇన్‌ఛార్జి జేసీ మౌర్య తదితరులు పింఛన్లను పంపిణీ చేశారు.

# పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న బ్రహ్మయ్య



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పెద్దకూరపాడు మండలంలోని తమ్మవరం కాశిపాడు బలుసుపాడు గ్రామాలలో మండల పార్టీ అధ్యక్షుడు ఎటుకూరి బ్రహ్మయ్య ఆధ్వర్యంలో పెన్షన్లు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో మండల నాయకులు జిల్లా నాయకులు క్లస్టర్ ఇంచార్జ బూత్ కన్వీనర్లు గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# జెండర్ రిసోర్స్ సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రవీణ్






**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ :** పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గ అమరావతి గ్రామంలో ఏర్పాటు చేసిన జండర్ రిసోర్స్ సెంటర్ ను సోమవారం ప్రారంభించారు పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ మూడు సంవత్సరాల పాటు ఐదు లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన రిసోర్స్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే.మహిళల రక్షణ, సమస్యల తక్షణ పరిష్కారమే లక్ష్యంగా రిసోర్స్ సెంటర్ కొనసాగుతుందని తెలిపిన ఎమ్మెల్యే. మండలం వ్యాప్తంగా ఉన్నా మహిళలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్న ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ డానియేలు, మండల అధ్యక్షులు మంచినేని రాజా, జానీ మహిళలు తదితరులు పాల్గొన్నారు .

# పెన్షన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం :** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని తుళ్లూరు మండలం బోరుపాలెం గ్రామంలో ఇంటింటికి వెళ్లి స్థానిక నాయకులతో కలిసి లబ్దిదారులకు పెన్షన్లు పంపిణీ చేసిన గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు, తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ . ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at D.No: 465, Le Out No 2, Dodleru road, YSR Jagananna Colony, Krosuru, Guntur, Andhra Pradesh - 522410. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com